


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 25, జులై 2026 | సంపుటి :1 సంచిక : 200 | పేజీలు : 8 , వెల.2.00




ప్రధాన్ రాజీనామాపై

## పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన

నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు.

2



2

'నీట్' సంస్కరణలపై సుప్రీం

## కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు!

ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలి

528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం

ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం

ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





క్యూర్ పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు.

వార్త 2లో

రాజ్యసభ ముందుకు

## 'వందేమాతరం' బిల్లు



జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.

వార్త 2లో

రెండు డిమాండ్లపై కేంద్రం

## సానుకూలంగా ఉంది: సీజేపీ ప్రతినిధి



వార్త 2లో

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి..

## విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి: కేటీఆర్..

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు.



వార్త 2లో

## పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలి: మహేష్ గౌడ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు.



2



2

## మరోసారి సీజేపీ నేతలతో చర్చిస్తాం: జేపీ నడ్డా

## కేంద్రం.. విద్యార్థులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: రాహుల్ గాంధీ

ఢిల్లీ:

విద్యార్థులకు మూడు డిమాండ్లు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ ను విద్యామంత్రి పదవి నుంచి తొలగించాలని, విద్యార్థులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని, ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించే వరకు చర్చలు చేపట్టేది లేదని రాహుల్ గాంధీ సూచించారు.



# ఉద్యోగ, ఉపాధికి దగ్గరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

**ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం**

**ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం**

**ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

క్యూర్ పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్) లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొదటి విడతలో 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు. 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుందన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం అవుతుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. భూమి వ్యయాన్ని(ల్యాండ్ కాస్ట్) పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.




## ప్రధాన్ రాజీనామాపై పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ అంశంపై చర్చకు ముందుగా మంత్రి ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాల్సిందేనని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. 'ప్రధాన్‌ను తొలగించాలి' అనే బ్యానర్లతో నినాదాలు చేశారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్నీ పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్లు పార్టీ రాజ్యసభ ఉపనేత సాగరికా ఘోష్ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్పీకర్.. లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు.

### రాజ్యసభలో వందేమాతరం బిల్లు..

వందేమాతరం గేయానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేననే నిబంధనలనూ ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

## 'నీట్' సంస్కరణలపై సుప్రీం కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు!

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చీజుజు-ఖ+ పేపర్ లీక్ వ్యవహారం తర్వాత చేపట్టిన సంస్కరణల పురోగతిపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. పరీక్షల నిర్వహణలో తాత్కాలిక సర్దుబాట్లు కాకుండా, శాశ్వత వ్యవస్థాగత సంస్కరణలు ఎలా అమలు చేస్తున్నారో వివరిస్తూ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ)లను సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది.

### 10 కీలక రంగాలపై నివేదిక ఇవ్వాల్సిందే!

పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, భద్రత పెంచేందుకు చేపట్టిన చర్యలపై 10 ప్రధాన రంగాల వారీగా వివరాలు సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. డిజిటల్ మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, పరిశోధన, పారదర్శకత, పరిపాలన, మానవ వనరులు వంటి అంశాలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సూచించింది. పరీక్ష జరగడానికి ముందు (ప్రీతీవ-వఇుఖుఎ), పరీక్ష సమయంలో (ణబతీఅఅస్త్ర వఇుఖుఎ), పరీక్ష పూర్తయిన తర్వాత (ప్రశీర్-వఇుఖుఎ) చేపట్టిన సంస్కరణలపై స్టేటస్ రిపోర్ట్ అందించాలని ఆదేశించింది.

### 'వైమానిక దళం రవాణా తాత్కాలిక పరిష్కారమే'

పరీక్షా పత్రాల సురక్షిత రవాణా కోసం భారత వైమానిక దళాన్ని (×ూఖీ) ఉపయోగించడంపై జస్టిస్ పి.ఎస్. నరసింహ వ్యాఖ్యానిస్తూ... ఇది ఒక తాత్కాలిక నివారణ చర్య మాత్రమే తప్ప, పరీక్షల భద్రతకు శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు. అలాగే, భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జదీ) విధానం అమలు పురోగతి, అభ్యర్థుల సమాచారాన్ని కాపాడే డేటా రక్షణ చర్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. అభ్యర్థుల ధృవీకరణ కోసం 'డిజీయాత్ర' (ణఅస్త్రఊ్ఖతీుఖ) వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించే ప్రతిపాదనలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రానికి సూచించింది.

### గవర్నింగ్ బోర్డు వివరాలు కోరిన కోర్టు

పరీక్షల పర్యవేక్షణకు సంబంధించి ప్రతిపాదించిన గవర్నింగ్ బోర్డు, నిపుణుల కమిటీలు, స్టేక్‌హోల్డర్ నామినేషన్ల ఏర్పాటు ఎంతవరకు వచ్చిందో నివేదికలో తెలపాలని ఆదేశించింది. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కోర్టు సూచించిన అన్ని అంశాలతో సమగ్రమైన తాజా అఫిడవిట్‌ను త్వరలోనే దాఖలు చేస్తామని హామీ ఇచ్చారు. దానికి ధర్మాసనం ఆమోదం తెలిపింది.

### ఏడాది పొడవునా పర్యవేక్షిస్తాం'

వంటి అత్యంత కీలకమైన జాతీయ పరీక్షల్లో సంస్కరణల అమలును కోర్టు నిరంతరం పర్యవేక్షిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరంగా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అయితే, విపక్షాలు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛాహక్కుకు భంగం కలిగించేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయని చెబుతున్నాయి. ఈ బిల్లుపై అభ్యంతరం చెబుతూ సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ కేంద్రానికి లేఖ రాశారు. బిల్లును వెనక్కు తీసుకునే అంశాన్ని పరిశీలించాలని హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారు. జాతీయ గీతం, జాతీయ గేయం స్థాయిలకు సంబంధించి ప్రస్తుతమున్న రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా బిల్లు ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం పాత్ర మరువలేనిదని అన్నారు. అయితే, ఈ బిల్లుతో దేశభక్తి, వ్యక్తిగత స్వేచ్ఛ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. బీజేపీ మాత్రం ఈ బిల్లును గట్టిగా సమర్థించింది. జాతీయ గేయమైన వందేమాతరంలో ఒకప్పుడు కొన్ని చరణాలను మాత్రమే ఆలపించేవారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో పాడుతున్నారని బీజేపీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సేథ్ అన్నారు.

## రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉంది: సీజేపీ ప్రతినిధి

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్‌ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో, రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి. కేంద్రం మంత్రులతో సమావేశం అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. కేంద్రం ముందు 3 ప్రధాన డిమాండ్లు పెట్టామని సీజేపీ ప్రతినిధి సౌరభ్ దాస్ తెలిపారు. మూడింట్లో రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉందని అన్నారు. విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరినట్టు చెప్పారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సంబంధించి రేపటి వరకు కేంద్రం గడువు కోరిందని సౌరభ్ దాస్ చెప్పారు.

## పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలి: మహేష్ గౌడ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



## కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి.. విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి: కేటీఆర్..

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మరోసారి సీజేపీ నేతలతో చర్చిస్తాం: జేపీ నడ్డా

న్యూఢిల్లీ,

కాక్రోచ్ జనతా పార్టీ నేతలతో భేటీ అనంతరం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిగాయని తెలిపారు. సీజేపీ నేతలు తమ ముందు మూడు ముఖ్యమైన డిమాండ్లను ఉంచారని వెల్లడించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంపై రేపు(శనివారం) మధ్యాహ్నం మరోసారి వారితో చర్చలు జరుపుతామని అన్నారు.

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టు..

శుక్రవారం మధ్యాహ్నం కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల మధ్య దాదాపు రెండు గంటలు చర్చలు జరిగాయి. నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి సంబంధించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని.. అలా కాకపోతే ఆయనను పదవి నుంచి తొలగించాలని సీజేపీ నేతలు పట్టుబట్టారు. చర్చల అనంతరం సీజేపీ నేత అశుతోష్ రంక మీడియాతో మాట్లాడుతూ.. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం ఓ రోజు సమయం అడిగింది. ప్రభుత్వం ఆయనను త్వరగా విధులనుంచి తొలగిస్తుందని అనుకుంటున్నాము. కేంద్రం మా రెండు డిమాండ్లకు ఒప్పుకుంది. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వడానికి, విద్యార్థులపై కేసులను విత్ డ్రా చేసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించింది' అని తెలిపారు.

## గుంటూరులో అమానవీయ ఘటన

### మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత

### నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు

### టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే

### 9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు

**గుంటూరు,**

గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత మ్లలెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. మ్లలెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు. నోటివికొచ్చినట్లు బూతులు తిడుతూ నడిరోడ్డుపై 10 నిమిషాల పాటు కూర్చోబెట్టి.. మూత్రం పోసుకువినేలా దాడి చేశారు. ఆమె వెంటపడి దుస్తులు చించేసి పూర్తిగా వివస్త్రను చేశారు. వదిలిపెట్టాలని బాధితురాలు ఎంతగా వేడుకున్నా కనికరించలేదు. నడిరోడ్డుపై మళ్లీ దౌర్జన్యానికి దిగగా.. స్థానిక మహిళలు అడ్డుకుని బాధితురాలికి దుస్తులు అందించారు. స్థానికులు గుమికూవిడడంతో వారు వెళ్లిపోయారు. అనంతరం స్థానికుల సహావియంతో బాధితురాలు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. పోలీసులు మూర్తితో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఈ నెల 16న ఫిర్యాదు చేయడంతో మూర్తి, అతని సోదరితో కలిపి 9 మందిపై కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21వ డివిజన్ కార్యదర్శి వెంకటరమణమూర్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బాధితురాలితో రాజీ చేసేందుకు టీడీపీ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఈ వ్యవహారం వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి వెళ్లకముందే సద్దుమణిగేలా చూడాలని పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కొందరు నేతలను పురవిమావియించినట్లు సమాచారం. బాధితువిలకు నచ్చువిజెప్పి.. లేదా బెదిరించి రాజీ కుదిర్చేలా చూడటానికి కొందరు నేతలు మధ్యవర్తిత్వం నెరపవిడం నగరంలో చర్చనీవియాంవిశమైంది. నిందితులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. హోం మంత్రి, మహిళా కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పౌరసత్వ నిర్ధారణలో పారదర్శకత ముఖ్యం

### అసోంలో 27మంది వ్యక్తుల పౌరసత్వంపై విచారణ

### వారిపై బలవంతపు చర్యలు తీసుకోరాదన్న సుప్రీం

**న్యూఢిల్లీ,**



పౌరసత్వాన్ని నిర్ధారించే లేదా ఒక వ్యక్తిని విదేశీయుడిగా ప్రకటించే పక్రియ అత్యంత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అస్సాం లోని ఫారినర్స్ ట్రిబ్యునళ్లు 'విదేశీయులు'గా ప్రకటించిన 27 మంది వ్యక్తుల పౌరసత్వ స్థితిపై సోమవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు కీలక తీర్పునిచ్చింది. 'పౌరసత్వం, విదేశీయుడి హోదా అనేవి అత్యున్నత రాజ్యాంగ, చట్టపరమైన ప్రాముఖ్యత కలిగిన అంశాలు' అని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. అక్రమంగా పౌరసత్వం పొందాలని చూసే వారిని నిరోధించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన ప్రయోజనాలు, బాధ్యతలు ఉంటాయనే విషయాన్ని సుప్రీంకోర్టు అంగీకరించింది. 'చట్టబద్ధంగా అర్హత లేని వ్యక్తులు.. తప్పుడు పత్రాలు, తప్పుడు క్లెయిమ్‌ల ద్వారా భారతీయ పౌరసత్వాన్ని పొందకుండా చూసేందుకు ప్రభుత్వానికి చట్టబద్ధమైన, బలమైన ఆసక్తి ఉంటుంది. అయితే, తుది విశ్లేషణలో ఆ ఆసక్తి లేదా ప్రయోజనం.. న్యాయబద్ధమైన పక్రియను అధిగమించలేవు'. అని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి గతంలో గౌహతి హైకోర్టు, ఫారినర్స్ ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ట్రిబ్యునళ్లలో ఈ కేసుపై మరోసారి విచారణ జరిగే వరకు ఆ 27 మంది వ్యక్తులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. అయితే, పిటిషనర్ల పౌరసత్వాన్ని నిర్ధారించడానికి తాము ఇంకా ఎటువంటి ఆధారాలను పూర్తిగా పరిశీలించలేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టును ఆశ్రయించిన వారిలో సావిత్రి దేయ్, అజ్బహర్ అలీ, ఎండీ అక్బర్ అలీ, అబేదా ఖాతూన్, అనోవారా ఖాతూన్ అనే వ్యక్తులు ఉన్నారు. పాత ఓటర్ల జాబితాలో పేర్ల స్పెల్లింగ్స్ తప్పుగా పడటం, చిన్న చిన్న తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్లే తమను విదేశీయులుగా ప్రకటించారని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తాము భారతీయ పౌరులమేనని నిరూపించుకోవడానికి 1971 కంటే ముందు నాటి లెగసీ డేటా, ఓటర్ల జాబితాలు, భూమి రికార్డులను వారు కోర్టుకు సమర్పించారు. కాగా, గత జూన్ నెలలో కూడా ఇలాంటి ఒక కేసులోనే.. ఐదుగురు మహిళలను విదేశాలుగా బహిష్కరించకుండా సుప్రీంకోర్టులోని మరో బెంచ్ అడ్డుకుంది. అవసరమైన అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ, కేవలం పేర్ల స్పెల్లింగ్స్‌లో తేడాలు ఉన్నాయనే కారణంతో వారిని విదేశీయులుగా ప్రకటించారని అప్పట్లో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజా తీర్పుతో అస్సాంలోని ఫారినర్స్ ట్రిబ్యునళ్లు పౌరసత్వ ÷–లకెయిమ్‌లను పరిశీలిస్తున్న తీరు, వారి ప్రమాణాలపై దేశవ్యాప్తంగా చట్టపరమైన చర్చ మొదలైందని నిపుణులు భావిస్తున్నారు.

## ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన యువతి

### పోలీస్ వ్యాన్‌కు అడ్డంగా నిలబడి

### ఆందోళనకారుల విడుదలకు యత్నం

### సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో

**ముంబై,**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ, పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలోని ముంబైలో చోటుచేసుకున్న ఓ ఘటన నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆందోళనకారులను తీసుకెళ్తున్న పోలీసు వ్యాన్‌కు ఓ యువతి అడ్డుగా నిలిచి నిరసన తెలిపారు. దాదర్‌లోని శివాజీ పార్క్ సమీపంలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో రియా యాదవ్ అనే యువతి ఈ సాహసానికి పాల్పడ్డారు. వర్షంలో హుడీ, టోపీ ధరించి పోలీసు వ్యాన్ ఎదుట నిల్చున్న ఆమెను చూసి.. అక్కడి నిరసనకారులు మరింత రెచ్చిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అప్పటికే అదుపులోకి తీసుకున్న కొందరు నిరసనకారులను పోలీసులు విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రియా స్పందిస్తూ.. 'పోలీసులు తమ బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించడం లేదు. వారు బాధ్యతగా వ్యవహరించకపోతే పౌరుల కోసం మేమే బాధ్యత తీసుకుంటాం' అని అన్నారు. తాను విద్యార్థిని కాకపోయినప్పటికీ.. విద్యార్థుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతిస్తానని ఆమె చెప్పుకొచ్చారు. మరోవైపు.. ఢిల్లీలో నిరసనకారులపై టియర్‌గ్యాస్, లాఠీఛార్జ్ వంటి ఘటనలనూ ఆమె ఖండించారు. రియా యాదవ్.. నటి, మోడల్, పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు లక్ష మంది వరకు ఫాలోవర్స్ ఉన్నారు. పలు మ్యూజిక్ వీడియోల్లో నటించిన ఆమె.. ఇటీవల 'దిల్‌బారా' అనే సాంగ్‌తో మెరిశారు. అలాగే 'రియాసత్' పేరుతో ఓ చేనేత వస్త్రాల బ్రాండ్‌నూ నిర్వహిస్తున్నట్టు సమాచారం.

## ఇంటింటికీ చెట్టును ప్రారంభించిన సర్పంచ్

**నిజామాబాద్,**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ చెట్టు' కార్యక్రమాన్ని సర్పంచ్ విజయకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి మొక్కను స్వయంగా నాటి, ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కొత్తపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. నేరేడు, వేప, మామిడి, చింత, రావి వంటి నీడనిచ్చే, ఔషధ గుణాలున్న మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేయడమే నిజమైన బాధ్యత అని అన్నారు. గ్రామంలోని పార్కులు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాల్లో కూడా విస్తృతంగా మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెలవు పెట్టినందుకు ఉద్యోగం నుంచి తొలగింపు

**హైదరాబాద్,**

ప్రముఖ ఐటీ సంస్థ టెక్ మహీంద్రాపై మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని భావన దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనారోగ్యం కారణంగా తాను, అనంతరం తన చిన్నారి ఆరోగ్యం బాగోలేక సెలవులు తీసుకున్న నేపథ్యంలో ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా సంస్థ ఉద్యోగం నుంచి తొలగించిందని ఆమె ఆరోపించారు. భావన తెలిపిన వివరాల ప్రకారం, అనారోగ్యంతో 13 రోజుల పాటు సెలవులో ఉన్న సమయంలో, అలాగే తన కుమార్తె అనారోగ్యం కారణంగా మరికొన్ని రోజులు సెలవు తీసుకున్నప్పటికీ, యాజమాన్యం ఈ-మెయిల్‌ల ద్వారా వెంటనే విధులకు హాజరు కావాలని ఒత్తిడి తెచ్చిందని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా వేధింపులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా, కార్యాలయంలో వాష్‌రూమ్‌కు వెళ్లాలన్నా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ఉద్యోగులపై అత్యంత కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

## దేశ సమస్యలపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### ఎప్పటికప్పుడు స్పందించడం అలవర్చుకోవాలి

### దేశం కోసం సోనం వాంగ్‌చుక్ పోరాటం అభినందనీయం

### ఎక్స్ వేదికగా నటి మంచు లక్ష్మి పోస్ట్

**హైదరాబాద్,**

:దేశంలో జరుగుతున్న సామాజిక, ప్రజా సమస్యలపై ప్రతి పౌరుడు బాధ్యతగా స్పందించాలని ప్రముఖ నటి, నిర్మాత మంచు లక్ష్మి పిలుపునిచ్చారు. మనకెందుకులే అనే నిర్లక్ష్య ధోరణిని విడిచిపెట్టి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ తమ స్వరం వినిపించాలని ఆమె కోరారు. తాజాగా రాజ్యాంగ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్కు మద్దతుగా మంచు లక్ష్మి సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో దేశంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజల్లో సామాజిక బాధ్యత పెరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలో కీలకమైన సమస్యలు ఎదురవుతున్నప్పుడు చాలామంది వాటిని తమకు సంబంధం లేని విషయాలుగా భావించి మౌనం పాటిస్తున్నారని అన్నారు. కానీ అలాంటి వైఖరి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనాల్సిన అవసరం లేకపోయినా, కనీసం సమస్యలపై మాట్లాడటం, చర్చించడం, సోషల్ మీడియా ద్వారా స్పందించడం కూడా ఒక బాధ్యతాయుతమైన పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ వంటి వ్యక్తులు ప్రజల హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి న్యాయం జరగాలని తాను కోరుకుంటున్నానని మంచు లక్ష్మి తెలిపారు. ఆయన ఆశయాలను తాను గౌరవిస్తున్నానని, సమాజ ప్రయోజనాల కోసం పోరాడే వ్యక్తులకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రాజకీయాలపై విమర్శలు చేయడం కంటే, దేశ భవిష్యత్తు, రాబోయే తరాల సంక్షేమం కోసం బాధ్యతతో స్పందించడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ నిశ్శబ్దంగా ఉండటం తనను బాధిస్తోందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె సందేశానికి పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతూ, ప్రజా సమస్యలపై అవగాహన పెంచే ప్రయత్నాలను అభినందిస్తున్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలపై స్పందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె చేసిన పిలుపు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## భూ వివాదంలో సినీ నిర్మాతలపై కేసులు

### వ్యాపారవేత్త రవిశంకర్ ఫిర్యాదు

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న భూవివాదం నేపథ్యంలో ప్రముఖ సినీ నిర్మాత సి. కల్యాణ్, నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణతో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యాపారవేత్త కాంతమనేని రవిశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూబ్లీహిల్స్‌లోని ఉమెన్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న ఎ÷-లాట్ నంబర్?89పై యాజమాన్య వివాదం కొనసాగుతోంది. ఈ స్థలం తమదేనంటూ సి. కల్యాణ్, బూరుగుపల్లి శివరామకృష్ణ గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 10న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, సదరు స్థలం ఫిర్యాదుదారు కాంతమనేని రవిశంకర్ ఆధీనంలోనే కొనసాగాలని, అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని ఆదేశించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా నిందితులు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గేటు, తాళాలు ధ్వంసం చేశారని, అక్కడ ఉన్న సామగ్రిని చెల్లాచెదురు చేసి, సిబ్బందిని బెదిరించడంతో పాటు నిర్మించిన గదిని కూడా కూల్చివేశారని రవిశంకర్ ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కష్టపడితే పేదరికాన్ని జయించవచ్చు

### తన జీవితమే అందుకు ఉదాహరణ

### మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు,**

చదువుతో పేదరికాన్ని జయించవచ్చని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. తాను ట్యూషన్స్ ప్రారంభించి కష్టపడి ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో షైనింగ్ స్టార్ అవార్డ్స్ – 2026లో మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు, బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోగలరని సూచించారు. యువనేత నారా లోకేశ్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ఉద్ఘాటించారు. విద్యార్థులు ఈ మార్పులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.తన కష్టంతోనే ఈ స్థాయికి వచ్చానని మంత్రి నారాయణ ప్రస్తావించారు. తాను పదోతరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయ్యానని వెల్లడించారు. పదోతరగతి ఫెయిల్ తనలో పట్టుదల పెంచిందని చెప్పుకొచ్చారు. డిగ్రీ మూడేళ్లల్లో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచానని తెలిపారు. స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని వెల్లడించారు. వీఆర్సీలో పార్టు టైం లెక్చరర్‌గా రూ.40ల జీతానికి పనిచేశానని వివరించారు. మూడు నెలలకు గానూ రూ.120ల జీతం ఇస్తే తాను తీసుకోలేదని వెల్లడించారు. ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం ఇచ్చినా తాను రాజీనామా చేశానని ప్రస్తావించారు.

## పెళ్లయిన మూడు నెలలకే యువకుడి ఆత్మహత్య

### భార్య వేధింపులు తట్టుకోలేక బలవన్మరణం

**ఖమ్మం,**

ఖమ్మం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మగతనం లేదని నిత్యం భార్య వేధింపులు తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లయిన మూడు నెలలకే యువకుడు బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. రఘునాథపాలెం మండలం రాంక్యాతండాకు చెందిన సదర్‌లాల్ (27) తండ్రితో కలిసి మేకల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే నెలలో హర్యాతండాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయిన మూడో రోజు నుంచే నీకు మగతనం లేదంటూ భార్య అవమానించడం, మానసికంగా వేధించడం మొదలుపెట్టింది. ఇటీవల సీత్లా పండుగ సందర్భంగా అత్తారింటికి వెళ్తే.. అక్కడ తన కుటుంబసభ్యులతో కలిసి మరోసారి సదర్‌లాల్‌ను భార్య అవమానించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికొచ్చి బాధపడ్డాడు. తర్వాత అక్క దగ్గరకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి.. బయటకు వెళ్లి చనిపోతున్నానని బావకు ఫోన్ చేసి చెప్పాడు. అలాగే అతని లొకేషన్‌ను షేర్ చేశాడు. కంగారుపడిన కుటుంబసభ్యులు వెంటనే వి.వెంకటాయపాలెం కాల్వ దగ్గరకు వెళ్లి చూడగా.. అక్కడ సదర్‌లాల్ బైక్, ఫోన్, కలుపుమందు డబ్బా కనిపించాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కాల్వలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పెళ్లికి ముందే సదరు యువతి మరో వ్యక్తితో ప్రేమలో ఉందని.. పెళ్లయ్యాక కూడా అతనితో సంబంధం కొనసాగిం చేందుకే సదర్‌లాల్‌కు మగతనం లేదని ఆరోపణలు చేసిందని కుటుంబసభ్యులు ఆరోపించారు. యువతి ఆరోపణలతో పంచాయతీ పెడితే.. మెడికల్ టెస్ట్‌లు చేయించామని వారు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సర్పంచ్ కుటుంబానికి కెటిఆర్ పరామర్శ

రాజన్న ):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి సర్పంచ్ మాశెట్టి లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించారు. లచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లచ్చయ్య అకాల మరణం బాధాకరమని కేటీఆర్ అన్నారు. ఆయన మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. లచ్చయ్య కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాగా, కేటీఆర్ వెంట న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు , పార్టీ, గ్రామ నేతలు ఉన్నారు

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# పావురాలకు మేత వేయడంపై ఆంక్షలు

హైదరాబాద్, జూలై 24, (అర్జున్ సమాచారం. ప్రతినిధి )

హైదరాబాద్, సికింద్రాబాద్ కవల నగరాల పరిధిలో పావురాలకు విచ్చలవిడిగా మేత వేయడం వల్ల ప్రజా ఆరోగ్యం, పర్యావరణం తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని తెలంగాణలో హైకోర్టులో పిల్ దాఖలైంది.దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం మేత నియంత్రణకు తీసుకున్న చర్యలపై మూడు వారాల్లో సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జనావాసాలు, ఆసుపత్రులు,వారసత్వ కట్టడాల సమీపంలో పావురాలకు మేత వేయడాన్ని క్రమబద్ధీకరించాలని దాఖలైన ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఆగస్టు 25కి వాయిదా వేసింది. అయితే వాటికి మేత వేయటం వల్లనష్టాలేంటి..? పావురాల అంత ప్రమాదకరమా..? ఆ విషయాలు తెలుసుకుందాం.హైదరాబాద్, సికింద్రాబాద్ నగర పరిధిలో విచ్చలవిడిగా పావురాలకు మేత వేయటంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా

స్పందించింది. పావురాల మేతను నియంత్రించడానికి, వాటి సంతతి పెరుగుదలను అరికట్టడానికి తీసుకున్న చర్యలపై మూడు వారాల్లోగా పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిబుధవారం (జులై 22) ఆదేశించింది. నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు రాధేశ్యామ్ తపాడియా దాఖలు చేసిన ప్రజాహిత పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది దీపక్ మిశ్రా కోర్టుకు తన వాదనలు వినిపిస్తూ.. నివాస ప్రాంతాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, రద్దీగా ఉండే పబ్లిక్ ప్రాంతాలు, చారిత్రక వారసత్వ కట్టడాల సమీపంలోఎలాంటి నిబంధనలు లేకుండా పావురాలకు మేత వేస్తున్నారని తెలిపారు. దీనివల్ల నగరంలో పావురాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాని ఆందోళన వ్యక్తం చేశారు. పావురాల మేతను నియంత్రించడంలో,ఆరోగ్యం, పర్యావరణ ముప్పులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పిటిషనర్ వాదించారు. అధికారుల తీరు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ద్వారాపౌరులకు సంక్రమించిన జీవించే హక్కును కాలరాసేలా ఉందని ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అనుమతి లేని ప్రదేశాల్లో మేత వేసే వారికి కఠిన జరిమానాలు విధించడం, ప్రజల్లోఅవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పావురాల సంఖ్యను నియంత్రించడానికి మానవీయ, పర్యావరణ రహిత సమతుల్య పద్ధతులను అవలంబించేలా ఆదేశించాలని పిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై తదుపరి విచారణను ఆగస్టు 25వ తేదీకి వాయిదా వేసిందిహైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పావురాల మేతపై చర్చ మట్నదలైంది. అవి అంత ప్రమాదకరమా..? అనిప్రజలు చర్చించుకున్నాయి. అయితే అది నిజమేనని అంటున్నారు వైద్య నిపుణులు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. నగరాల్లో ఆహారం సులభంగా దొరకడం వల్ల పావురాల సంఖ్య నియంత్రణలేకుండా పెరిగి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. ఆహార వ్యర్థాలు నేలపై పడి కుళ్ళిపోవడంతో పాటు పావురాల రెట్టలు భవనాలను దెబ్బతీస్తూ గాలిలో కలిసే ప్రమాదకర క్రిములకు నిలయంగామారుతున్నాయి. పావురాల ఈకలు, ఎండిపోయిన రెట్టల నుంచి వచ్చే ధూళి గాలిలో కలవడం వల్ల మానవులకు తీవ్రమైన శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు సంభవిస్తున్నాయట.ముఖ్యంగా పావురాలసావాసం వల్ల హైపర్ సెన్సిటివిటీ ప్యానెమోనైటిస్ అనే అలెర్జీ వచ్చి అది కాలక్రమేణా ఊపిరితిత్తులను శాశ్వతంగా దెబ్బతీసే లంగ్ ఫైబ్రోసిస్‌కు దారితీస్తుందని చెబుతున్నారు. అలాగే వీటి ద్వారా వ్యాపించేసిట్టకోసిస్ అనే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల తీవ్రమైన జ్వరం, ఛాతీ నొప్పి, న్యుమోనియా వంటి సమస్యలు వస్తాయట. వీటి రెట్టలలో పెరిగే ఫంగస్ కారణంగా హిస్టోప్లాస్మోసిస్, క్రిప్టోకోకోసిస్ వంటి ఫంగల్‌ఇన్ఫెక్షన్లు వచ్చి ఊపిరితిత్తులతో పాటు నరాల వ్యవస్థ, మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతాయని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా బాధితులకు ఈ ధూళి వల్ల శ్వాసకోశ అలెర్జీలు మరింతఎక్కువవుతాయని చెబుతున్నారు.



## సంపాదకీయం...

# పత్తాలేని పి.ఆర్.సి.

విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు –ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.ల మొత్తం కలిపితే పి.ఆర్.సి. ఫిట్‌మెంట్లో 50శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. పి.ఆర్.సి. అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ప్రకటనలు వస్తున్నాయి.. కానీ పి.ఆర్.సి. మాత్రం కనిపించడం లేదు. 'నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ ఇప్పుడు పి.ఆర్.సి. అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. 'పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. 'ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పి.ఆర్.సి. నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళు ్లగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. మరి ముఖ్యంగా

ఇరాన్ అమెరికా యుద్ధం పరిణామాల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చి వేతన జీవితలపై కరాళ నృత్యం చేస్తున్నాయి. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు –ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.ల మొత్తం కలిపితే పి.ఆర్.సి. ఫిట్‌మెంట్లో 50శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. పి.ఆర్.సి. అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడటం, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించడం, సేవా ఉత్సాహాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశం. కాబట్టి దీన్ని ఆలస్యం చేయడం అనేది వేలాది కుటుంబాల ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసే అంశం. ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాయి. వినతిపత్రాలు సమర్పించాయి. చర్చలు జరిపాయి. అయినప్పటికీ స్పష్టమైన కాలపట్టిక లేకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తిని పెంచుతోంది. అనిశ్చితి ఎప్పుడూ అసంతృప్తికి దారి తీస్తుంది. అసంతృప్తి పని సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడా తనవైపు ఆర్థిక పరిమితులు, సంక్షేమ పథకాల భారం, ఆదాయ –వ్యయ సమతుల్యత వంటి సవాళ్లను ఎదుర్కొంటుందనేది వాస్తవం. కానీ ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉద్యోగుల న్యాయమైన ఆశలను నిరవధికంగా వాయిదా వేయడం సరైన పరిష్కారం కాదు. పరిపాలనలో ఉద్యోగులు భాగస్వాములు; వారిని భాగస్వాములుగానే చూడాలి. ప్రభుత్వం –ఉద్యోగుల సంబంధం విశ్వాసంపై నిలబడాలి. ఆ విశ్వాసాన్ని బలపరచేది పారదర్శకత. పి.ఆర్.సి.పై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ, కాలపట్టిక, అమలు విధానాన్ని ప్రకటిస్తే ఉద్యోగుల్లో ఉన్న అనిశ్చితి తొలగుతుంది. నిర్ణయం ఆలస్యం కావడం కంటే, స్పష్టత లేకపోవడమే ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోలో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలలోనే పి.ఆర్.సి.ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయ వర్గాల్లో అనుమానాలకు తావిస్తుంది.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట




# మెట్లైఫ్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాను ఓడించి ప్రపంచ విజేతగా అవతరించింది.

నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో సాధించిన టైటిల్‌ను నిలబెట్టుకోవాలన్న అర్జెంటీనా ఆశలు ఫైనల్లోనే ఆగిపోయాయి. మరోవైపు యువ ఆటగాళ్లతో బలంగా కనిపించిన స్పెయిన్ చరిత్రలో రెండోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో స్పెయిన్‌కు ప్రపంచ ఫుట్‌బాల్‌లో అత్యున్నత గౌరవంతో పాటు భారీ ఆర్థిక లాభం కూడా దక్కింది. ఫిఫా ప్రకటించిన రికార్డు స్థాయి ప్రైజ్ ఫండ్‌లో విజేతగా నిలిచిన స్పెయిన్‌కు 50 మిలియన్ అమెరికన్ డాలర్లు లభించనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.430 కోట్లకు సమానం. పురుషుల ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో విజేతకు లభించిన అత్యధిక ప్రైజ్ మనీ ఇదే కావడం విశేషం. ఫైనల్లో ఓడిపోయినా అర్జెంటీనా ఖాళీ చేతులతో వెళ్లలేదు. రన్నరప్‌గా నిలిచిన ఆ జట్టుకు 33 మిలియన్ డాలర్లు దక్కనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.284 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫ్రాన్స్ పొందిన మొత్తంతో పోలిస్తే ఇది మరింత ఎక్కువ. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్‌పై ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఇంగ్లండ్‌కు 29 మిలియన్ డాలర్లు (సుమారు రూ.249 కోట్లు), నాలుగో స్థానంలో నిలిచిన ఫ్రాన్స్‌కు 27 మిలియన్ డాలర్లు (సుమారు రూ.232 కోట్లు) ప్రైజ్ మనీ లభించనుంది.ఫిఫా అధ్యక్షుడు జియానీ ఇన్ఫాంటినో నేతృత్వంలోని ఫిఫా కౌన్సిల్ 2025 డిసెంబరులో ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 ప్రపంచకప్ కోసం మొత్తం 655 మిలియన్ డాలర్ల ప్రైజ్ ఫండ్‌ను కేటాయించింది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.5,630 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌తో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం అధికం. అంతేకాకుండా టోర్నమెంట్‌కు అర్హత సాధించిన ప్రతి జట్టుకు సిద్ధత ఖర్చుల కోసం అదనంగా 1.5 మిలియన్ డాలర్లు కూడా అందజేశారు. అంటే సుమారు రూ.13 కోట్లకు పైగా ప్రతి జట్టుకు ముందుగానే లభించింది. టోర్నమెంట్‌లో వ్యక్తిగత అవార్డుల విభాగంలో ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపే మెరిశాడు. మొత్తం 10 గోల్స్ చేసి గోల్డెన్ బూట్ అవార్డును సొంతం చేసుకున్నాడు. అతడు నాలుగు అసిస్ట్‌లు కూడా నమోదు చేశాడు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఎనిమిది గోల్స్, నాలుగు అసిస్ట్‌లతో రెండో స్థానంలో నిలిచాడు. ఈ ప్రపంచకప్‌తో ఎంబాపే తన కెరీర్ వరల్డ్‌కప్ గోల్స్ సంఖ్యను 22కు పెంచుకున్నాడు. దీంతో 21 వరల్డ్‌కప్ గోల్స్‌తో ఉన్న మెస్సి రికార్డును అధిగమించిన ఆటగాడిగా నిలిచాడు.ప్రపంచకప్ విజేత స్పెయిన్ జట్టును ముందుండి నడిపించిన కెప్టెన్ రోడ్రీకి గోల్డెన్ బాల్ అవార్డు దక్కింది.




# కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. "అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది" అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు.




# తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025–27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.

# 26న వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక

ఈ నెల 26న ప్రముఖ రచయిత వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా, బాలసాహితీవేత్తగా, రచయితగా వురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని, బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను ప్రోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా వురిమళ్ల పద్మజ, వురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీ వేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యాయురాలిగా, ఇటు సాహితీవేత్తగా వురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



# సోమవారం మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్న దివ్యాంగులు



అర్హులైన దివ్యాంగులు ప్రతి ఒక్కరు మీరు ఆన్లైన్లో బండ్ల కోసం కానీ వివిధ పరికరాల కోసం అని అప్లై చేసిన వారు అందరూ కూడా ఉదయం 11 గంటల 30 నిమిషాల వరకు మన సిద్దిపేట జిల్లా లోని కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించబడుతుంది కావున అర్హులైన దివ్యాంగులు బండ్లు అందని వారు అందరూ కూడా హాజరు కాగలరని కోరుకుంటూ ఈ ముఖ్య సమావేశానికి కారణం మన పై అధికారులు మన కళ్ళు కప్పి ఒక వ్యక్తికి రెండు వేకిల్స్ ఇవ్వడం జరిగింది అందువలన ఆ వెహికల్స్ ఎలా ఇస్తారో అసలు ఇచ్చారా లేదా క్లారిటీ కోసం అందరం కూడా అక్కడ ధర్నా చేయడం జరుగుతుంది అవి ఇచ్చారని నా దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయి. అదేవిధంగా అధికారులు కూడా మనకు సహకరించి నిజాన్ని నిర్భయంగా ఉన్నది ఉన్నట్టుగా చెబితే బాగుంటుందని తెలియజేస్తూ సోమవారం రోజున కలెక్టరేట్ ముట్టడికి ప్రతి ఒక్క అర్హుడైన ఆన్లైన్లో వెహికల్స్ కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు అందరూ కూడా హాజరు కాగలరని కోరుతున్నాను.

# విధి నిర్వహణలో గుండెపోటుతో యువకుడు మృతి



జమ్మికుంట ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీణవంకకు చెందిన మౌటం అరవింద్ (29) గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విధుల్లో ఉండగానే ఉదయం అస్వస్థతకు గురికావడంతో చికిత్సకు తరలించేలోపే కన్నుమూశాడు. ఈ ఘటనతో ఫైర్ స్టేషన్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే అరవింద్‌కు వివాహం జరగగా, ఏడాది తిరగకముందే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులు, సహచరులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

## ప్రభుత్వ రాయితీలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

## లాభాలు పొందిన రైతుల తోటల సందర్శనతో ప్రోత్సాహం

## కలెక్టర్ చిత్రా మిశ్రా

దీర్ఘకాలికంగా రైతులకు ఆదాయం అందించే ఆయిల్ ఫామ్ సాగును జిల్లాలో మరింత విస్తరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలు, ఆయిల్ ఫామ్ సాగు ప్రయోజనాలను రైతువేదికలు, గ్రామపంచాయతీల ద్వారా విస్తృతంగా వివరించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు పొందుతున్న రైతుల తోటలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, అవసరమైతే జిల్లాలోనే నర్సరీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఈవోలకు లక్ష్యాలు నిర్దేశించి సాగు విస్తీర్ణం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2,640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టగా, ఈ ఏడాది మరో 1,000 ఎకరాల లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, సన్నకారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం జిల్లాలో 450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట కోతకు రాగా 850 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు వివరించారు. ఒక్కో టన్నుకు రూ.23,783 చెల్లిస్తున్నామని.. వారం రోజుల్లో రైతుల ఖాతాలో



జమ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ విజయవంతం







నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ సంయుక్త పిలుపుతో శుక్రవారం నిర్వహించిన ఈ బంద్‌కు జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లోనూ విద్యార్థులు, యువత ప్రతిస్పందించారు. కాలేజీలకు తరగతులకు హాజరుకాకుండా విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.జిల్లాలోని ఎన్నో కాలేజీల వద్ద విద్యార్థులు గుమికూడి నినాదాలు చేస్తూ విద్యా వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలపై నిరసన తెలిపారు. మరికల్ మండలంతో పాటు ఇతర మండలాల్లో కూడా విద్యార్థి, యువజన సంఘాలు ర్యాలీలు నిర్వహించి బంద్‌కు మద్దతు ప్రకటించాయి.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, విద్యార్థుల కష్టాలు, ఆశలు పట్టించుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు కలంకమని అభిప్రాయపడ్డారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యుడు నరహరి మాట్లాడుతూ, విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యంగా ఉండేలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. విద్యా రంగాన్ని కేంద్రీకరణ దిశగా, వ్యాపారపరంగా మలిచే విధానాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు దామోదర్ మాట్లాడుతూ, పరీక్షా వ్యవస్థలో స్పష్టత, నిష్పక్షపాతత్వం అత్యంత అవసరమని అన్నారు. పరీక్షలు నిర్వహించే విధానంలో లోపాలు, అవినీతితో విద్యార్థుల భవిష్యత్తు చీకటిలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా పరీక్షల నిర్వహణను పూర్తిగా మారుస్తూ, ప్రస్తుత పరీక్షా సంస్థను రద్దు చేయాలని కోరారు.ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఎం.డి. అన్వర్ మాట్లాడుతూ, ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీ దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. ఆ ఘటనలపై స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రశ్నించడం, నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలను తాము సహించబోమని హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. విద్యా కేంద్రీకరణ పేరుతో రాష్ట్రాల అధికారం, విద్యార్థుల ప్రయోజనాలు తగ్గించే చర్యలను నిలిపేయాలని చెప్పారు. వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని, విద్యా విధానాల రూపకల్పనలో విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కూడా ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు ప్రకటించారు. కాలేజీల బంద్‌కు సహకరించిన విద్యార్థులు, యువత, విద్యా సంస్థల యాజమాన్యాలు, స్థానిక ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన డిమాండ్లు :

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

పరీక్షా వ్యవస్థలో పారదర్శకతకు భంగం కలిగిస్తున్న ప్రస్తుత పరీక్షా సంస్థను రద్దు చేయాలి.ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీ దాడులపై స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలి.

వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును ఉపసంహరించుకోవాలి.

ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ

## -- మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం.

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించకపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తించారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలేదని నిర్వాహకులను ప్రశ్నించారు.విద్యార్థులకు అందించే ఆహారంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను (హెచ్‌ఎం) ఆదేశించారు. అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో , కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామర్థ్యాన్ని గుర్తించి అభినందించారు.

### ఫ్రైడే డ్రై డేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు.



గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువకాలం నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

### పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన

మందిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులు, జనన--మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు.పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు వినియోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబాటులో ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.11 లక్షలు అందాయని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరించారు. అలాగే పంచాయతీకి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించినట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించినట్లు బీఎల్‌వోలు తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్లను కూడా తొలగించినట్లు వివరించారు.ఈ సందర్భంగా తొలగించిన మహిళలకు వారి మెట్టినింటి ప్రాంతంలో ఓటు నమోదు జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. అందుకు బీఎల్‌వోలు, వారి ఎపిక్ నంబర్లను పరిశీలించిన తర్వాతే జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు, మరో రెండు రోజుల్లో గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రోడ్డు సమస్యకు పరిష్కారం చూపేలా తహసీల్దార్‌ను ఆదేశించారు.అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళు ,, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

# తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలి

## పైపులైన్ లీకేజీలు, అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు

## ఎల్ఎండీ నీటి నిల్వలపై నిత్య పర్యవేక్షణకు ఆదేశం

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, నగరపాలక సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.తాగునీటి పైపులైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలని, అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# కార్ల బ్లాక్ ఫిల్మ్‌లపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

## కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో ప్రత్యేక తనిఖీలు

## నిబంధనలకు విరుద్ధమైన కార్ల అద్దాల ఫిల్మ్‌ల తొలగింపు



కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల భద్రత,నేరాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కార్ల అద్దాలకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగా శుక్రవారం కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,కార్ల అద్దాలకు అమర్చిన అక్రమ బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ,భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడవద్దని హెచ్చరించారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వాహనాల ద్వారా జరిగే నేరాలు,అక్రమ రవాణా, మహిళల భద్రత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు తనిఖీలను మరింత ముమ్మరం చేశారు.ఈ నేపథ్యంలో బ్లాక్ ఫిల్మ్‌లతో తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### బ్లాక్ ఫిల్మ్‌లు ఎందుకు ప్రమాదకరం?

కార్ల అద్దాలకు నల్లటి ఫిల్మ్‌లు అమర్చడం వల్ల వాహనం లోపల ఉన్నవారు బయటివారికి కనిపించరు.ఈ పరిస్థితిని కొందరు అసాంఘిక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.నేరాలకు పాల్పడిన వ్యక్తులు,అక్రమ వస్తువుల రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలకు ఇటువంటి వాహనాలను వినియోగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.పోలీసులు తనిఖీలు నిర్వహించే సమయంలో కూడా వాహనం లోపల ఎవరు ఉన్నారో గుర్తించడం కష్టమవుతుంది.అంతేకాకుండా రాత్రి సమయంలో లేదా వర్షపు వాతావరణంలో బ్లాక్ ఫిల్మ్‌ల కారణంగా డ్రైవర్‌కు బయట పరిస్థితులు స్పష్టంగా కనిపించవు.దీంతో దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం పెరుగుతుందని ట్రాఫిక్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

### నిబంధనలు ఏమంటున్నాయి?

మోటారు వాహనాల నిబంధనల ప్రకారం వాహనాల ముందు, వెనుక అద్దాల ద్వారా కనీసం 70 శాతం కాంతి లోపలికి ప్రసారం కావాలి.పక్క అద్దాల ద్వారా కనీసం 50 శాతం కాంతి వెళ్లేలా ఉండాలి.అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కంపెనీ నుంచి వచ్చిన ఫ్యాక్టరీ-ఫిట్టెడ్ గ్లాస్‌పై అదనంగా ఎలాంటి బ్లాక్ ఫిల్మ్ లేదా ఇతర టింటెడ్ ఫిల్మ్‌లను అతికించడం అనుమతించబడదు. కాబట్టి కాంతి ప్రసార శాతం ఉన్నా, తర్వాత అమర్చిన ఫిల్మ్‌లు చట్టవిరుద్ధంగానే పరిగణించబడతాయి.

# లయన్స్ క్లబ్ ఆఫ్ 'చెన్నూర్ విశాఖ' ఆరంభం




**చెన్నూర్ (మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 24**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో సామాజిక సేవలే ధ్యేయంగా మరో కొత్త స్వచ్ఛంద సేవా సంస్థ సేవలకు శ్రీకారం చుట్టింది. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో 'లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ విశాఖ' నూతన క్లబ్‌ను స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు సేవాభావం కలిగిన అనేకమంది సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ విశాఖ తొలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ తొలి అధ్యక్షుడిగా లయన్ తారాచంద్ దేవుడా, కార్యదర్శిగా లయన్ మొహమ్మద్ జైనుల్, కోశాధికారిగా లయన్ చెరుకు తిరుపతిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు 20 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రజా సేవే లక్ష్యంగా విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తూ చెన్నూర్ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ విశాఖ నూతన కార్యవర్గం స్పష్టం చేసింది.

# చదువుతో పాటు చట్టాలపై అవగాహన అవసరం: చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి పి. రవి

### ఎంజేపీ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

### పాఠశాల భోజనం, వంటగది నాణ్యతను పరిశీలించిన జడ్జి

**చెన్నూర్(మంచిర్యాల),అర్జున్ సమాచారం, జూలై 24:**

విద్యార్థులు పాఠశాల దశ నుంచే దేశంలోని చట్టాలు, భారత న్యాయస్థానాల పనితీరుపై





ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని చెన్నూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి. రవి సూచించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలోని ఎంజేపీ మహాత్మా జ్యోతిబా పూలే బాలుర కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి పి. రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సదస్సుకు ముందు జడ్జి పాఠశాలలోని వంటగది, పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని నేరుగా విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# ఆశ్రమ పాఠశాలలో స్మాట్ బోర్డ్ ప్రారంభం..పాల్గోన్న సర్పంచ్ జనేరావు

**సిర్పూర్ ( యూ )అర్జున్ సమాచారంప్రతినిధి. జులై 24.**

మహాగం ఆశ్రమ పాఠశాల (బాలికలు)యందు నూతనంగా స్మార్ బ్లాక్ బోర్డ్ ప్రారంభించిన స్థానిక సర్పంచ్ జనేరావు ప్రధానోపాధ్యాయులు రాంబాయి చేతులమీదుగా ప్రారంభించారు అనంతరం సర్పంచ్ జనేరావు మాట్లాడుతూ ప్రపంచంలో విద్యార్థులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ప్రారంభం అనంతరం మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడానికి డిజిటల్ స్కిల్స్ దోహద పడతాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని, దానికి అనుగుణంగా డిజిటల్ స్కిల్స్ నేర్పించడానికి ఈ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ఎంతగానో ఉపయోగపడుతుందని



ఆయన వెల్లడించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు పాఠశాలలో విద్యార్థులకు మంచి భోజనం అందించాలని ఆయన కోరారు ఎటువంటి సమస్య ఉన్న తమకు తెల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోసు బాయి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేయడమే పోలీస్ బాధ్యత.. కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






**అర్జున్ సమాచారం జులై 24 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

తాండూర్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వార్షిక తనిఖీల్లో భాగంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం సర్కిల్ కార్యాలయం, మాదారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సీపీ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కమిషనర్ సర్కిల్ పరిధిలోని గ్రేవ్ కేసులు, పెండింగ్ ట్రయల్ కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించారు. పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని సూచించారు. సర్కిల్ సీఐ తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశించారు. భూ వివాదాల ఫిర్యాదులను నిష్పాక్షికంగా, చట్టబద్ధంగా పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర బలప్రయోగం చేయరాదని స్పష్టం చేశారు. నేర నియంత్రణకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్, వాహన తనిఖీలు పెంచాలని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషనర్‌తో మర్యాదపూర్వకంగా, ఓర్పుతో వ్యవహరించాలని, సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని కోరారు. అధికారులు సీసీటీఎన్ఎస్, ఐటీ, ఆధునిక పోలీసింగ్ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో పక్షపాతం లేకుండా న్యాయం చేయడమే ప్రతి పోలీసు బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్ రావు, సౌజన్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 20 ఏళ్లుగా అమెరికాలో ఉద్యోగం.. ఇంజినీర్‌పై తెలంగాణ ప్రభుత్వం విచారణ!

**హైదరాబాద్, (అర్జున్ సమాచారం ప్రతినిధి )జులై 24.**

తెలంగాణ రోడ్లు, భవనాల (ఆర్ అండ్ బి) శాఖలో పనిచేస్తున్న ఓ ఇంజనీర్, ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా దాదాపు రెండు దశాబ్దాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం, సదరు ఇంజనీర్‌పై క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది. శాఖాపరమైన రికార్డుల్లో ఇప్పటికీ ఉద్యోగిగా కొనసాగుతున్న ఆయనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఆర్ అండ్ బి శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న సీహెచ్ రవి, 2006లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో తొలిసారిగా అమెరికా వెళ్లారు. అనంతరం 2011లో స్వల్ప కాలం పాటు తిరిగి వచ్చి, 2012లో మళ్లీ అమెరికాకు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన విధులకు హాజరుకావడం లేదు. గత కొన్ని ఏళ్లుగా ఆయన వేతనం తీసుకోనప్పటికీ, ఆర్ అండ్ బి శాఖ అధికారిక రికార్డుల్లో ఆయన పేరు ఇప్పటికీ ఉద్యోగిగా కొనసాగుతుండటం గమనార్హం. ప్రభుత్వ సర్వీస్ నిబంధనల ప్రకారం, విదేశాల్లో ఉద్యోగం చేయాలంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. అలాగే, నిబంధనల మేరకు గరిష్ఠంగా ఐదేళ్ల వరకు మాత్రమే దీర్ఘకాలిక సెలవు పొందేందుకు అవకాశం ఉంటుంది. అయితే, రవి ఎలాంటి అనుమతులు పొందకుండానే విదేశాల్లో ఉద్యోగంలో చేరి సేవా నిబంధనలను ఉల్లంఘించారని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో, అనధికారిక గైర్హాజరు, సర్వీస్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై ప్రభుత్వం శాఖాపరమైన విచారణకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి రవి నుంచి ఇప్పటివరకు ఎలాంటి లిఖితపూర్వక వివరణ అందలేదని తెలుస్తోంది.

# గిరిజన గ్రామానికి బ్రిడ్జి మంజూరు కోసమ్ వినతి పత్రం

**జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం జులై 24::**

రాయికల్ మండలం బోర్నపల్లి నుండి జగన్నాథ్ పూర్ వరకు రహదారిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగన్నాథ్ పూర్ గ్రామం నది, దట్టమైన అడవిలో నెలకొని ఉందని ఈ గ్రామం నూటికి నూరు శాతం గిరిజన గ్రామం అని ఇది పెద్దావగు నది ద్వారా మండలం నుండి వేరు చేయబడింది. ఈ గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం కోసం మండల కేంద్రమైన రాయికల్ కు చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంటుంది. వారికి మండల ప్రధాన కార్యాలయానికి చేరుకునే సౌకర్యాన్ని కల్పించే ఉద్దేశ్యంతో, బోర్నపల్లి (గ్రామం) నుండి జగన్నాథపుర్ గ్రామం వెళ్లే రహదారిపై రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెనను ప్రతిపాదించడం జరిగింది. ఈ వంతెన గ్రామస్థులకు బోర్నపల్లి మీదుగా రాయికల్ మండల ప్రధాన కార్యాలయానికి నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది అనిజగన్నాథపూర్ గ్రామ గిరిజన ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించడానికి, బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు ఉన్న రహదారిపై సుమారు రూ.16.20 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెన మంజూరు కోసం ఈ విషయాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరు కి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.



# అగ్నివీర్ కల నెరవేరేనా?.. కుమారుడిని రప్పించాలంటూ తల్లి వేడుకోలు..

**జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం జులై 24::**

భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న ఓ యువకుడి కల ప్రస్తుతం గల్ఫ్‌లో చిక్కుకుపోయింది. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామానికి చెందిన కొపర్తి అభిలాష్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ఫిజికల్ స్క్రీనింగ్‌కు ఎంపికైనా, ప్రస్తుతం యూఏఈ రాజధాని అబుదాబిలో ఉద్యోగంలో ఉండటంతో స్వదేశానికి రాలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో తన కుమారుడిని అత్యవసరంగా భారత్‌కు రప్పించాలని కోరుతూ అతని తల్లి సుమలత హైదరాబాద్‌లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' కార్యక్రమాన్ని ఆశ్రయించారు. జగిత్యాలలోని లైసెన్సు కలిగిన గల్ఫ్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా ఈ నెల 8న టూరిస్ట్ వీసాపై అభిలాష్ అబుదాబికి వెళ్లాడు. అనంతరం జూలై 13న అతనికి ఎంప్లాయిమెంట్ వీసా జారీ అయింది. అయితే జూలై 14న భారత సైన్యం నిర్వహిస్తున్న అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో భాగంగా నిర్వహించే ఫిజికల్ స్క్రీనింగ్‌కు షార్ట్‌లిస్ట్ అయినట్లు ఈ-మెయిల్ రావడంతో స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ






యాజమాన్యం వీసా రద్దు చేయాలంటే 4,100 యూఏఈ దిర్హాములు, అంటే సుమారు రూ. 1.08 లక్షల జరిమానా చెల్లించాలని షరతు విధించిందని, రిక్రూటింగ్ ఏజెంట్ కూడా అదే విషయాన్ని చెబుతున్నాడని అభిలాష్ తల్లి సుమలత ఆవేదన వ్యక్తం చేశారు. అంత పెద్ద మొత్తాన్ని చెల్లించే ఆర్థిక స్థోమత తమకు లేదని, దీంతో తన కుమారుడు అగ్నివీర్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె వాపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్‌లో నిర్వహించిన 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని తన కుమారుడిని అత్యవసరంగా అబుదాబి నుంచి స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. వినతిని స్వీకరించిన 'సీఎం ప్రజావాణి' స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ వెంటనే స్పందించి, పేద కుటుంబానికి చెందిన యువకుడికి అవసరమైన సహాయం అందించి అత్యవసరంగా భారత్‌కు రప్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (జీఏడీ)కి లేఖ రాశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి బాధిత కుటుంబానికి మార్గదర్శనం చేయగా, హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ గంగుల మురళీధర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతం అభిలాష్‌కు అగ్నివీర్ అవకాశం దక్కేలా ప్రభుత్వం తీసుకునే చర్యలపై కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు.


# విద్యాసంస్థల బంద్ విజయవంతం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల పరిధిలోని కూరెల్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ చీూఖ× , జూవీ పార్టీ ఆధ్వర్యంలో బంద్ చేయడం జరిగింది ఢిల్లీలో నీట్ (చీజుజు) పేపర్ లీకేజీ వ్యవహారంపైనిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులను తీవ్రంగా ఖండిస్తూ, బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భాషబోయిన నవీన్ యాదవ్, కూరెళ్ళ రమేష్, భాషబోయిన ఐలయ్య, సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, వార్డ్ మెంబర్ కన్నెబోయిన అంజయ్య చీూఖ× నాయకులు మారుపాక కరుణాకర్, గుండ పురుషోత్తం, భాషబోయిన గిరిధర్, తుమ్మలగూడెం గౌతము, పోలపాక సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పద్మశాలి భవన్ ధర్మకర్త సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక

అఖిలభారత భక్త మార్కండేయ పద్మశాలి భవన్ భద్రాచలం ధర్మకర్త సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, బడుగు రవికుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి భవన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా తమ ఎన్నికకు సహకరించిన అఖిలభారత పద్మశాలి సంఘం భద్రాచలం అధ్యక్షులు ఘోష యాదగిరికి, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అఖిలభారత పద్మశాలి,నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA




# మూడే వారాల్లో ఓటీటీలోకి 'నాగ బంధం'.. అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ ప్రారంభం

యంగ్ హీరో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో నటించిన ఫాంటసీ పీరియాడిక్ అడ్వెంచర్ చిత్రం 'నాగ బంధం' థియేటర్లలో విడుదలైన కేవలం మూడు వారాలకే ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ దర్శకుడు అభిషేక్ నామా తెరకెక్కించిన ఈ విజువల్ గ్రాండియర్‌పై విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. భారీ నిర్మాణ విలువలు, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ సరసన నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటించారు. ట్రైలర్లు, టీజర్లు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో విడుదలకు ముందు సినిమాపై మంచి హైప్ ఏర్పడింది. అదే ప్రభావంతో తొలి రోజుల్లో బాక్సాఫీస్ వద్ద ఓపెనింగ్స్ కూడా ఆశాజనకంగా నమోదయ్యాయి.



# రాజకీయాల్లోకి అల్లు అర్జున్.. క్లారిటీ ఇచ్చిన మేనేజర్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రాజకీయాల్లోకి రానున్నారంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఆయన మామయ్య కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండటంతో ఈ వార్తలకు మరింత ఊతం లభించింది. అయితే ఈ ప్రచారంపై తాజాగా అల్లు అర్జున్ మేనేజర్ శరత్ చంద్ర నాయుడు స్పష్టత ఇచ్చారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శరత్ చంద్ర నాయుడు, అల్లు అర్జున్ రాజకీయాల్లోకి వస్తున్నారనే వార్తలను పూర్తిగా ఖండించారు. ఇలాంటి ప్రచారం అంతా ఫేక్ న్యూస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో వచ్చిన వెంటనే నేను వాటికి నేరుగా స్పందించాను. అవన్నీ అవాస్తవ ప్రచారాలే. ప్రస్తుతం అల్లు అర్జున్ దృష్టి పూర్తిగా సినిమాలపైనే ఉంది. ఆయన భారతదేశంలోనే అత్యంత బిజీగా ఉన్న స్టార్ హీరోల్లో ఒకరు. ఇలాంటి సమయంలో ఆయన సినిమాలను పక్కన పెట్టి రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఏముంది? అని శరత్ చంద్ర నాయుడు అన్నారు.

# 'రామాయణ' ట్రైలర్‌కు బ్రేక్.. కానీ మేకర్స్ నుంచి అదిరిపోయే గ్లోబల్ అప్‌డేట్!

భారతీయ సినీ ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో రణబీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా ట్రైలర్‌ను మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించగా, దానికి అద్భుతమైన స్పందన లభించినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో ట్రైలర్‌ను ఎప్పుడు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అయితే, ట్రైలర్ విడుదల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ ఊహించని షాక్ ఇచ్చారు. ముందుగా అనుకున్న తేదీన ట్రైలర్‌ను విడుదల చేయకుండా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ట్రైలర్‌ను మరింత గ్రాండ్‌గా తీసుకురావాలనే ఉద్దేశంతో కొత్త తేదీలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అయితే కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. అయితే ట్రైలర్ వాయిదా వార్తతో పాటు అభిమానులకు మరో భారీ సర్‌ప్రైజ్ కూడా అందించారు. 'రామాయణ' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదల చేసేందుకు ప్రముఖ హాలీవుడ్ స్టూడియో సోనీ పిక్చర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.




# జాతీయ అవార్డు బాధ్యతను పెంచింది

ఇటీవల ప్రకటించిన జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో 2024 సంవత్సరానికిగాను '35-చిన్న కథకాదు' చిత్రం ఉత్తమ బాలల చిత్రంగా ఎంపికైన విషయం తెలిసిందే. నివేధా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్ ప్రధాన పాత్రల్ని పోషించారు. నందకిషోర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మాతలు. గురువారం ఈ సినిమా తాలూకు స్క్రీన్‌ప్లే పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2018లో ఓ చిన్న ఆలోచనతో మొదలైన ఈ సినిమా ప్రయాణం జాతీయ అవార్డును గెలుచుకునే వరకు వెళ్లడం ఓ మధురజ్ఞాపకమని, ఇది తమపై మరింత బాధ్యతను పెంచిందని, ఈ సినిమా స్క్రీన్‌ప్లే పుస్తకం చాలా మందికి ఉపయుక్తంగా ఉంటుందని దర్శకుడు నందకిషోర్ తెలిపారు. రెండేళ్ల తర్వాత కూడా ఈ సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకుంటున్నారని, ఇప్పుడీ సినిమా ఘనత ఢిల్లీ వరకు చేరిందని హీరో విశ్వదేవ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# టైటిల్ మార్చాల్సి వచ్చింది!

సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కర్మాఖ్య'. అభినయకృష్ణ దర్శకత్వంలో శ్రీవాణీనాథ్, యశ్వంత్‌రాజ్ నిర్మిస్తున్నారు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ట్రైలర్‌ను సీనియర్ నటి విజయశాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'తొలుత ఈ సినిమాకు 'కామాఖ్య' అనే టైటిల్ పెట్టాం. అయితే కొన్ని కారణాల వల్ల టైటిల్ మార్చాల్సి వచ్చింది. అమ్మవారి అంశాలు కలిగిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఆద్యంతం అనూహ్య మలుపులతో ఉత్కంఠను పంచుతుంది' అన్నారు. థియేటర్‌లో చూసి ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇదని నిర్మాత శ్రీవాణీనాథ్ తెలిపారు. ఆనంద్, శరణ్యప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గ్యాని, కథ, దర్శకత్వం: అభినయకృష్ణ.



# భీమారంలో విద్యాసంస్థల బంద్ :




భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 24

నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భీమారం మండల పరిధిలోని పలు పాఠశాలలను శుక్రవారం నాడు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... నీట్ పేపర్ లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు. విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటానికి ఎన్ఎస్ యుఐ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన బంద్ కార్యక్రమంలో తైనేని రవి, కొక్కుల నరేష్, ఆర్కాల రమేష్, కేశవేణి సత్యనారాయణ, కొక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్‌లో సైనిక్, నవోదయ ఉచిత ప్రతిభా పరీక్ష (టాలెంట్ టెస్ట్)

చెన్నూర్: (మంచిర్యాల) : అర్జున్ సంచారం, జూలై 24



సైనిక్ పాఠశాల మరియు జవహర్ నవోదయ విద్యాలయాలలో 5వ మరియు 8వ తరగతి ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఉచిత ప్రతిభా పరీక్షను (టాలెంట్ టెస్ట్ ) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ జూలై 26 (ఆదివారం) ఉదయం 11:00 గంటలకు చెన్నూర్ పట్టణంలోని శార్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరుగుతుంది. ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కోచింగ్ ఫీజులో 50% రాయితీ అందించబడుతుంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 8500494397 అనే ఫోన్ నంబర్‌కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరడమైనది. చెన్నూర్ మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# నేడు ఉద్యోగుల జన జాగరణ యాత్ర



అర్జున్ సమాచారం జులై 24 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:

తాండూర్,:పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ,సీపీఎస్ రద్దు కోసం నేడు 25న మంచిర్యాలలో నిర్వహించే ఉద్యోగుల జన జాగరణ యాత్రకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేచిని పాఠశాల ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాధ్యాయ సంఘం (ఎస్టీయూటీఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బగ్గని రవి మాట్లాడుతూ, జరగబోయే సీపీఎస్ జన జాగరణ యాత్రలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేచిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎస్ఐ చిరంజీవి సస్పెన్షన్.. నిర్లక్ష్యంపై ఉన్నతాధికారుల చర్య

జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం జులై 24::

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ చిరంజీవిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇటీవల హత్యకు గురైన కర్రే సునీత గతంలో తనపై దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# భీమారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 24,

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ ) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని భీమారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించి, కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారిని వేడుకున్నారు. అనంతరం భీమారం మండలంలోని సుమ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అటు తర్వాత స్థానిక బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి, పటాకులు కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం ప్రయాణికులకు, ప్రజలకు స్వీట్లు, కేక్ పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# మంథనిలో అభివృద్ధి కనిపించకపోతే కళ్లు తెరిచి చూడండి.. ప్రజలనే అడగండి!

## -40 రోజులు అజ్ఞాతంలో ఉన్నవారే చట్టం, రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారా?

## – శ్రీధర్ బాబు గారి తల్లిని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు: తొట్ల తిరుపతి యాదవ్

పెద్దపల్లి ప్రతినిధి అర్జున్ సమాచార్ జూలై 24:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వాస్తవాలను విస్మరించి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.

### కళ్లు తెరిచి అభివృద్ధిని చూడాలి

నాగేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. శ్రీధర్ బాబు గారు ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి కనిపించడం లేదని మాట్లాడటం ప్రజలను అవమానించడమేనన్నారు.

### అభివృద్ధి పనులే సమాధానం

గత రెండేళ్లలో మంథని నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కోసం చీూజ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే జేఎన్టీయూ కళాశాల, రత్నాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ (కోకా–కోలా కంపెనీ), రూ.200 కోట్లతో అడవి సోంపల్లి ఇంటర్నేషనల్ స్కూల్, గోదావరిపై వంతెన వంటి ప్రాజెక్టులు మంథని అభివృద్ధికి నిదర్శనాలని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించని వారే రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారా? ఒక కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నప్పుడు చట్టానికి సహకరించకుండా 40 రోజుల పాటు అజ్ఞాతంలో ఉండి, అనంతరం కోర్టుల ద్వారా బెయిల్ పొందిన వ్యక్తులు ఇప్పుడు చట్టం, రాజ్యాంగం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ చట్ట ప్రక్రియకు సహకరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

### శ్రీధర్ బాబు గారి తల్లిపై విమర్శలు తగవు

మంత్రి శ్రీధర్ బాబు గారి తల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఒకప్పుడు గౌరవించిన కుటుంబాన్ని నేడు లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం అవివేకమని విమర్శించారు. శ్రీధర్ బాబు గారి కుటుంబంపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క–కొమురయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సర్పంచులు చిందం మహేష్, రొడ్డ మంథనిలో అభివృద్ధి కనిపించకపోతే కళ్లు తెరిచి చూడండి.. ప్రజలనే అడగండి!

40 రోజులు అజ్ఞాతంలో ఉన్నవారే చట్టం, రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారా? శ్రీధర్ బాబు గారి తల్లిని విమర్శించే నైతిక



హక్కు మీకు లేదు: తొట్ల తిరుపతి యాదవ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, వాస్తవాలను విస్మరించి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.

### కళ్లు తెరిచి అభివృద్ధిని చూడాలి

నాగేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. శ్రీధర్ బాబు గారు ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి కనిపించడం లేదని మాట్లాడటం ప్రజలను అవమానించడమేనన్నారు.

### అభివృద్ధి పనులే సమాధానం

గత రెండేళ్లలో మంథని నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కోసం చీూజ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే జేఎన్టీయూ కళాశాల, రత్నాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ (కోకా–కోలా కంపెనీ), రూ.200 కోట్లతో అడవి సోంపల్లి ఇంటర్నేషనల్ స్కూల్, గోదావరిపై వంతెన వంటి ప్రాజెక్టులు మంథని అభివృద్ధికి నిదర్శనాలని పేర్కొన్నారు.

### చట్టాన్ని గౌరవించని వారే రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారా?

ఒక కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నప్పుడు చట్టానికి సహకరించకుండా 40 రోజుల పాటు అజ్ఞాతంలో ఉండి, అనంతరం కోర్టుల ద్వారా బెయిల్ పొందిన వ్యక్తులు ఇప్పుడు చట్టం, రాజ్యాంగం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ చట్ట ప్రక్రియకు సహకరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

శ్రీధర్ బాబు గారి తల్లిపై విమర్శలు తగవు

మంత్రి శ్రీధర్ బాబు గారి తల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఒకప్పుడు గౌరవించిన కుటుంబాన్ని నేడు లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం అవివేకమని విమర్శించారు. శ్రీధర్ బాబు గారి కుటుంబంపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్,మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క––కొమురయ్య గౌడ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సర్పంచులు చిందం మహేష్, రొడ్డ కుమార్, మౌనిక, పుల్లెల భాగ్యలక్ష్మి––కొమురయ్య, ముస్కుల నరేందర్, జుల శ్రీనివాస్ దివ్య సుధాకర్ మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య ఎరుకల ఓదెలు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు కార్యకర్తలు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.